# <u>చదువంటే ఓ గొప్ప సిరి</u>

పల్లవి : చదువంటే ఓ గొప్ప సిరి
చదువుకు సాటి లేదే మరి ..చదువంటే..

చరణం: సాధించాలి కష్టే ఫలి
సాధిస్తేను విజయం సుమీ ..సాధించాలి..
వెతలు తీర్చు దారిదే సుమీ
సుఖ జీవనపు బాటే సుమీ ..వెతలు..
చదువే కష్టాల కోర్చి నేర్చితే ..2..
అది బ్రతుకు తెరువు చూపే తల్లిరా ..చదువంటే..

చరణం: చిరు ప్రాయాన చింత లేకుండ
చదువు కొనుటె లాభం ..చిరు..
స్నేహాలన్ని మేలుగా ఉంటే
విద్య వచ్చు సులభం ..స్నేహాలన్ని..
చదువే లేని జీవితం ..2..
చుక్కాని లేని నావ లోన పయనం ..చదువంటే..

చరణం: చదువే మనకు ఆహారం
చదువే మనకు పానీయం ..చదువే..
చదువే మనకు ఆహార్యం
చదువే మనకు ఆధారం ..చదువే..
చదువే ఆసక్తి ఉండి నేర్చితే ..2..
మన జీవితాన అన్ని గెలుపు తీరాలే ..చదువంటే..

( ఇది **'ఉప్పొంగెలే గోదావరి'** ........ పాటకు పేరడీ )

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com